# ప్రతిభ

**పంచాయతీ సెక్రటరీ పరీక్షల ప్రత్యేకం...**

# 'అమ్మకు వందనం' ఉద్దేశం ఏమిటి...?



రచయిత
- షేక్ పీర్ సాహెబ్
అసిస్టెంట్ ప్రొఫెసర్, సిద్దిపేట

## ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమం, సాధికారత

**1.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన రాష్ట్రం?
1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**2.** ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికారతా సంస్థ ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 2015 మార్చి 30 2) 2012 మార్చి 30
3) 2013 మార్చి 30 4) 2016 మార్చి 30

**3.** ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 1975 2) 1985 3) 1974 4) 1978

**4.** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 1995 2) 1996 3) 1997 4) 1998

**5.** ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ మంత్రిత్వ శాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1974 2) 1975 3) 1976 4) 1977

**6.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1953 2) 1954 3) 1955 4) 1956

**7.** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ప్రస్తుత అధ్యక్షురాలు?
1) సుశీలాదేవి 2) మేరీ రవీంద్రనాథ్
3) త్రిపురాన వెంకట రత్నం
4) నన్నపనేని రాజకుమారి

**8.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు ఎంత శాతం రిజర్వేషన్ కల్పిస్తోంది?
1) 33.33% 2) 50% 3) 36% 4) 60%

**9.** మహిళా సాధికారతకు సంబంధించి జాతీయ విధానాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 2004 2) 2005 3) 2006 4) 2007

**10.** 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు పంచాయతీ, మున్సిపాలిటీల్లో ఎంత శాతం సీట్లను మహిళలకు కేటాయించాలని పేర్కొంటున్నాయి?
1) 50% 2) 33.33% 3) 40% 4) 30%

**11.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్?
1) 108 2) 104 3) 100 4) 181

**12.** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత లక్ష్యంగా ఏర్పాటైన సంస్థ?
1) ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్
2) ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికారతా సంస్థ
3) ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ మండలి
4) ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ

**13.** ఆంధ్రప్రదేశ్‌లో గర్భిణులకు సూచనలు, సలహాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్?
1) 102 2) 181 3) 108 4) 104

**14.** మహిళలు, విద్యార్థినులపై రోజు రోజుకు పెరిగిపోతున్న దాడులను అరికట్టడానికి ఉద్దేశించిన మొబైల్ యాప్? (2015)
1) అభయం 2) నిర్భయ
3) భరోసా 4) సంజీవిని

**15.** మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలి అనే ఉద్దేశంతో దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో 2015 లో ప్రారంభించిన పథకం?
1) షీ - ఆటో 2) షీ - క్యాబ్
3) షీ - టీమ్ 4) ఏదీకాదు

**16.** ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికలకు ఏ పథకం ద్వారా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు?
1) బడికొస్తా 2) బడికి రండి
3) మీ బడి 4) బడి పిలుస్తోంది

**17.** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను (KGBY) ఎప్పుడు ప్రారంభించారు?
1) 2000 2) 2001 3) 2003 4) 2004

**18.** బాలింతలు, శిశువుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు జరిగిన తల్లీబిడ్డలను ఆసుపత్రి నుంచి నేరుగా ఇంటికి చేర్చేందుకు 2016 జనవరిలో ప్రారంభించిన పథకం?
1) తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ 2) ఎన్.టి.ఆర్. భరోసా
3) అన్న అమృత హస్తం 4) అన్న సంజీవిని

**19.** మాతృమూర్తిపై మమకారం, మహిళలపై గౌరవభావం పెరిగేలా ఒక నూతన కార్యక్రమాన్ని విద్యాలయాల్లో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి ఏమని పేరు పెట్టారు?
1) అమ్మకు వందనం 2) తల్లికి జేజేలు
3) అమ్మ దీవెన 4) అమ్మ అభయ హస్తం

**20.** 2013 మే 1 తర్వాత జన్మించిన బాలికలకు 21 సంవత్సరాలు వచ్చేంతవరకు వివిధ దశల్లో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పథకం?
1) మా ఇంటి మహాలక్ష్మి 2) ఎన్.టి.ఆర్. భరోసా
3) అన్న అమృతహస్తం 4) అన్న సంజీవిని

**21.** ముస్లిం యువతుల వివాహ ఖర్చుల నిమిత్తం రూ. 50,000 అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పథకం?
1) దుకాన్ - మకాన్ 2) దుల్హన్
3) రోష్ని 4) షాదీ ముబారక్

**22.** గిరిజన బాలబాలికల్లో పౌష్టికాహార లోపాన్ని సరిదిద్దడానికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అదనపు పౌష్టికాహారాన్ని అందించడానికి 2015 ఆగస్టు 15 న ప్రారంభించిన పథకం ఏది? (6 నెలల నుంచి 6 సంవత్సరాల బాలబాలికల కోసం)
1) అన్న అమృత హస్తం 2) ఎన్.టి.ఆర్. భరోసా
3) గిరి గోరుముద్దలు
4) గిరి పుత్రికా కళ్యాణ పథకం

**23.** 18 సంవత్సరాలు దాటిన గిరిజన యువతులకు వివాహ సమయంలో రూ. 50,000 అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పథకం? (2015 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది)
1) గిరి గోరుముద్దలు 2) ఎన్.టి.ఆర్. భరోసా
3) అన్న అమృత హస్తం
4) గిరి పుత్రికా కళ్యాణ పథకం

**24.** తల్లుల్లో రక్తహీనతను, తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్యను తగ్గించడం, శిశు, మాతృ మరణాలను అరికట్టడానికి 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తున్న పథకం ఏది?
1) అన్న అమృత హస్తం 2) అన్న సంజీవిని
3) అన్న అభయ హస్తం 4) అన్న భరోసా

**25.** 60 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు వరుసగా... (రూపాయల్లో)
1) 50,000, 20,000 2) 50,000, 25,000
3) 50,000, 30,000 4) 40,000, 15,000

**26.** DWCRA అంటే...?
1) Development of Women and Children in Rural Areas
2) Development of Women and Children in Regional Areas
3) Development of Women, Co-ordinating Rural Areas
4) Development of Women, Co-ordinating Regional Areas

**27.** డ్వాక్రా పథకం ఏ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1980 - 81 2) 1981 - 82
3) 1982 - 83 4) 1983 - 84

**28.** డ్వాక్రాను ఏ పథకంలో భాగంగా ప్రారంభించారు?
1) PMRY 2) JRY 3) SGSY 4) IRDP

**29.** డ్వాక్రా పథకం 1999 ఏప్రిల్ 1 న ఎందులో విలీనమైంది?
1) PMRY 2) SGSY 3) SGRY 4) JRY

**30.** మహిళా సమృద్ధి యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1990 అక్టోబరు 2 2) 1991 అక్టోబరు 2
3) 1992 అక్టోబరు 2 4) 1993 అక్టోబరు 2

**31.** మాతా శిశు మరణాలను అరికట్టి, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడానికి రిలయన్స్, ఓఎన్‌జీసీ సంస్థలు మంజూరు చేసిన నిధులతో తూర్పుగోదావరి జిల్లాలో 2015 సెప్టెంబరు 14 న ప్రయోగాత్మకంగా ప్రారంభించిన పథకం?
1) అన్న అమృత హస్తం 2) అన్న దీవెన
3) అన్న సంజీవిని 4) ఎన్.టి.ఆర్. భరోసా

**32.** అన్ని ప్రత్యక్ష నియామకాల్లో మహిళలకు ఎంత శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2016 జులై 25 న ఉత్తర్వులు జారీ చేసింది?
1) 33.33% 2) 50% 3) 51% 4) 49%

**33.** దుల్హన్ పథకానికి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?
ఎ) ఈ పథకం కింద రూ. 50,000 ఆర్థిక సహాయం పొందడానికి బాలికలకు 18 సంవత్సరాలు, వరుడికి 21 సంవత్సరాలు నిండాలి
బి) ఈ పథకం మైనారిటీలకు సంబంధించింది.
సి) వధువు తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి రూ. లక్షలోపు ఉండాలి.
1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, సి మాత్రమే 4) ఎ, బి, సి

**34.** ఎన్.టి.ఆర్. భరోసా పథకానికి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?
ఎ) ఈ పథకం కింద రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఎయిడ్స్ రోగులకు పింఛన్‌గా రూ. 1000 ఇస్తారు.
బి) దివ్యాంగులకు (80% పైగా అంగవైకల్యం) ప్రతీనెలా రూ. 1,500 పింఛన్‌గా ఇస్తారు.
సి) ఈ పథకాన్ని 2014 లో గాంధీ జయంతి రోజు ప్రారంభించారు.
1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, సి మాత్రమే 4) ఎ, బి, సి

**35.** గిరి పుత్రికా కళ్యాణం పథకానికి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?
ఎ) ఈ పథకం కింద రూ. 50,000 ఆర్థిక సహాయం పొందడానికి 18 సంవత్సరాలు నిండి, ఎస్టీ కులానికి చెందిన బాలికై ఉండాలి.
బి) తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 1,00,000 లోపు ఉండాలి.
సి) తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 2,50,000 లోపు ఉండాలి.
డి) నగదును వధువు బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేస్తారు
1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే
3) ఎ, బి, డి మాత్రమే 4) ఎ, సి, డి మాత్రమే

**36.** సామాజిక సమస్యల పరిష్కారానికి మరింత సాంకేతికత జోడించి అంగన్‌వాడీ కార్యక్రమాన్ని తీర్చిదిద్దడానికి ప్రపంచ బ్యాంక్ సహాయంతో అమలు చేస్తోన్న పథకం?
1) ఇస్నిప్ 2) అన్న దీవెన
3) డ్వాక్రా 4) ఏదీకాదు

**37.** షెడ్యూల్డ్ కులాల్లోని నిరుపేదలకు పేదరికం నుంచి విముక్తి కలిగించడానికి 'సెర్ప్' సంస్థ ద్వారా అమలు చేస్తున్న పథకం?
1) వెలుగు 2) అన్న దీవెన
3) అన్న అభయహస్తం 4) ఉన్నతి

**38.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తత్కాల్ పథకానికి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?
ఎ) ఈ పథకంలో భాగంగా మైనారిటీ వితంతువులకు, నిరాదరణకు గురైన మహిళలకు, అంగవైకల్యం ఉన్న వారికి చిన్న చిన్న అవసరాల కోసం 75% సబ్సిడీ, 25% బ్యాంకు రుణంతో రూ. 20,000 తత్కాల్ రుణ సదుపాయాన్ని కల్పిస్తారు.
బి) లబ్ధిదారుల వయసు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.
సి) వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రూ. 2,00,000 లోపు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1,50,000 లోపు ఉండాలి.
1) ఎ, బి, సి 2) ఎ, సి మాత్రమే
3) ఎ, బి మాత్రమే 4) ఎ మాత్రమే

**39.** మహిళా స్వయం సహాయక సంఘాల పెన్షన్, బీమాకు సంబంధించిన పథకం ఏది?
1) అన్న అభయహస్తం 2) అన్న అమృత హస్తం
3) అన్న దీవెన 4) ఎన్.టి.ఆర్. భరోసా

**40.** అన్న అభయ హస్తం పథకంలో భాగంగా స్వయం సహాయక బృంద సభ్యులకు 60 సంవత్సరాలు నిండిన తర్వాత ఎంత పెన్షన్ చెల్లిస్తారు?
1) రూ. 1,000 2) రూ. 500
3) రూ. 1,500 4) రూ. 750

**41.** కట్టెలు, వంటచెరకుతో పనిచేసే నిరుపేద బలహీన వర్గాల మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఏ పథకం కింద వంటగ్యాస్ కనెక్షన్‌లను అందిస్తున్నారు? (గ్రామీణ ప్రాంతాల్లో 1999 నుంచి, పట్టణ ప్రాంతాల్లో 2000 నుంచి ఈ పథకం అమలవుతోంది.)
1) వెలుగు 2) దీపం 3) తత్కాల్ 4) దుల్హన్

**42.** రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకు జనరిక్ మందులను అందించే బాధ్యతను డ్వాక్రా మహిళలకు అప్పగిస్తూ 2015 లో ప్రభుత్వం ప్రారంభించిన పథకం ఏది?
1) అన్న సంజీవిని 2) అన్న అమృత హస్తం
3) అన్న దీవెన 4) అన్న అభయ హస్తం

**43.** ఎన్.టి.ఆర్. భరోసా కింద వృద్ధాప్య పెన్షన్ పొందేందుకు ఎన్ని సంవత్సరాలు నిండి ఉండాలి?
1) 60 2) 55 3) 50 4) 65

**44.** ఎన్.టి.ఆర్. భరోసా పథకం కింద పెన్షన్ పొందడానికి నేతకార్మికులకు ఎన్ని సంవత్సరాలు నిండి ఉండాలి?
1) 60 2) 55 3) 50 4) 65

★ డ్వాక్రా పథకం ముఖ్య ఉద్దేశాలు:
- మహిళలకు ఆదాయ వనరులను పెంపొందించడం
- మహిళలకు రుణ సదుపాయాలు కల్పించడం
- మహిళల్లో నైపుణ్యాలను పెంపొందించడం

★ డ్వాక్రా పథకాన్ని మొదట 50 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు.
★ స్వయం సహాయక సంఘాలకు (SHG) ఆద్యుడు - మహ్మద్ యూనస్. ఈయన బంగ్లాదేశ్‌కి చెందిన వ్యక్తి.
★ స్వయం సహాయక సంఘాలు 'అందరి కోసం అందరు' అనే సూత్రం ఆధారంగా పని చేస్తాయి.
★ 2014 లో చేసిన చట్టం ప్రకారం రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, విక్రయాలను డ్వాక్రా మహిళా సంఘాలకు అప్పగించారు.

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-1 | 9-2 | 17-4 | 25-1 | 33-4 | 41-2 |
| 2-1 | 10-2 | 18-1 | 26-1 | 34-4 | 42-1 |
| 3-1 | 11-4 | 19-1 | 27-3 | 35-4 | 43-4 |
| 4-4 | 12-2 | 20-1 | 28-4 | 36-1 | 44-3. |
| 5-3 | 13-1 | 21-2 | 29-2 | 37-4 | |
| 6-2 | 14-1 | 22-3 | 30-4 | 38-1 | |
| 7-4 | 15-1 | 23-4 | 31-2 | 39-1 | |
| 8-2 | 16-1 | 24-1 | 32-1 | 40-2 | |

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net